మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శుక్రవారం | 8 | జూలై | 2023 | పేజీలు : 7

## ఎస్సీ,ఎస్టీ కేసులను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలి

ప్రతి నెలా30వ తేదీన

ఘోరహక్కుల దినోత్సవం

నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



4 లో

### శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేసిన

# దుర్మార్గులను అరెస్ట్ చేయరా?

కరీంనగర్ బ్యూరో, జులై 7 (మనం న్యూస్)ః ''మహనీయుల విగ్రహాలను అవమానిస్తుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు.. ప్రతిఘటించి తీరుతాం. ఖబడ్దార్..''అంటూ బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. గజ్వేల్ లో శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేసిన దుండుగులను ప్రతిఘటించిన సామాన్య కార్య కర్తలను అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టి ప్రతిఘటించిన వారిపై కేసులు పెట్టడం దారుణమన్నారు. సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ లోనే హిందూ సమాజంపై దాడి జరుగుతుంటే కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. శుక్రవారం బిజెపి సీనియర్ నేత బాస సత్యనారాయణరావు, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావులతో కలిసి కరీంనగర్ జిల్లా జైలుకు వెళ్లిన బండి సంజయ్, అరెస్టయిన 11 మంది బిజెపి కార్యకర్తలను పరామర్శించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవ ర్గంలో శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేస్తే ఫుల్ బాటి ల్ స్తానని ఎవడో ఫాల్తుగాడు అంటే.. సంఘ విద్రోహ శక్తులు వెళ్లి ఆ పని చేయ డం దుర్మార్గమన్నారు. ఈ అమానుష ఘటనను ప్రశ్నించిన మహేశ్ గౌడ్ పై దాడి చేయడం అన్యాయమని, స్థానిక కౌన్సిలర్ రవీందర్ దీనిని అడ్డుకునే యత్నిస్తే బండ బూతులు తిడుతూ దాడి చేసి చంపేస్తామంటూ బెదిరించడం దుర్మార్గమన్నారు. జరిగిన ఘటనపై ఆందోళన చేస్తే దుండుగుల దౌర్జన్యంలో చాలా మంది అమాయకుల తలలు పగిలాయని, ఈ దౌర్జన్యానికి పాల్పడ్డ 30 మందిని అరెస్ట్ చేయాలని ఆందోళన చేస్తే... ఫిర్యాదు చేసిన కుమార్ తోపాటు 11 మంది సామాన్య కార్యకర్తలపై కేసులు పెట్టి జైలుకు పంపడం ఏం నీతి అని ప్రశ్నించారు. దౌర్జన్యానికి పాల్పడిన వారు 30 మంది అయితే, వారిలో



అరుగురిని మాత్రమే అరెస్ట్ చేయడం అన్యాయమని వ్యాఖ్యానించారు. శివాజీ విగ్రహం వద్ద టాయిలెట్ చేస్తే వద్దని బతిమిలాడాలా? ఆ స్థాయికి దిగజారాలా? సొంత నియోజకవర్గంలో ఘటన జరిగితే సిఎం ఎందుకు స్పందించడం లేదు? దుర్మార్గులు ఎస్ఐపై దాడి చేస్తుంటే ఊరుకోవాలా? శివాజీ సహా అంబేద్కర్, జగ్జీవన్ రాం సహా దేశభక్తుల విగ్రహాలకు అవమానం జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతిఘటించి తీరుతామన్నారు. సాక్షాత్తు సిఎం నియోజకవర్గంలోనే ఈ ఘోరం జరుగుతుంటే రాష్ట్రంలో పరిస్థితులు ఎట్లున్నయో అర్థం చేసుకోవాలని బండి సంజయ్

### ప్రతిఘటించిన వాళ్లపై కేసులు పెట్టి జైల్లో పెడతారా?

### హిందూ సమాజంపై దాడి జరుగుతున్నా సిఎం నోరెందుకు మెదపడం లేదు?

### ఎంపి బండి సంజయ్

### కరీంనగర్ జైల్‌లో గజ్వేల్ కార్యకర్తలను పరామర్శించిన బండి

వ్యాఖ్యానించారు. గతంలో కరీంనగర్ -వరంగల్ రోడ్డు గుంతల మయమై ప్రజలు అనేక ప్రమాదాలకు గురవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, తానే స్వయంగా వెళ్లి కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి 45 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు నాలుగు వరసల రోడ్డు విస్తరణ కోసం పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. తెలంగాణకు ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున కేంద్రం నిధులు కేటాయిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్‌లో ఈ నెల 8వ తేదీన జరుగనున్న ప్రధాని బహిరంగ సభను విజయవంతం చేయాలని సంజయ్ పిలుపునిచ్చారు.

# భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి



జీఓ 59క్రింద లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయాలి

ధరణి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్

జిల్లా కలెక్టర్ సంగీతసత్యనారాయణ

పెద్దపల్లి, జులై 07(మనం ప్రతినిధి): జిల్లాలో భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అధికారు లను ఆదేశించారు. హైదరాబాద్ నుండి రెవెన్యూశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్‌లు, రెవెన్యూఅధికారులు, తహాశీల్దార్‌లతో వీడియో సమావేశం శుక్రవారం నిర్వహించారు. జీఓ 58,59,76,118 క్రింద భూ క్రమబద్ధీకరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్‌పై సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ జీఓ 59 క్రింద గతంలో వచ్చిన దరఖాస్తులలో 10లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన 1458దరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపు చేయని పక్షంలో భవన నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభించాలని ఆయన సూచించారు. జీవో 59క్రింద లక్షలోపు చెల్లించాల్సిన 3689 దరఖాస్తుదారులకు సైతం నోటీసు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వంచాలా తక్కువ ధరకు

మిగతా 2లో..

## భరోసా కేంద్రానికి స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



2 లో

# భరోసా కేంద్రానికి స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



జగిత్యాల, జులై 07(మనం న్యూస్): జిల్లా పరిధిలో వేదింపులు, హత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, బాలలకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సపోర్టు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ రాష్ట్ర పోలీసు, మహిళ అండ్ చెల్ వెల్ఫేర్ అధ్వర్యంలో సహాయ సహకారాలను అందించేందుకు ప్రభుత్వ అదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాల నిర్వహణకు నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం జరిగింది. జగిత్యాల జిల్లా పరిధిలో సైతం భరోసా కేంద్రం భవన నిర్మాణం చెపట్టే స్థలాన్ని జిల్లా ఎస్పి ఎగ్గడి భాస్కర్ శుక్రవారం హౌసింగ్ బోర్డ్ లోని నూతనంగా నిర్మిస్తున్న సఖి సెంటర్ దగ్గర ఉన్న స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రకాష్ , టౌన్ ఇన్స్పెక్టర్ నటేశ్ ,రూరల్ సి.ఐ ఆరిఫ్ అలీ ఖాన్ పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వినియోగదారులు సహకరించాలి**

**పెద్దపల్లి సహాయక డివిజనల్ ఇంజనీర్ ఎం.సత్యనారాయణ**

పెద్దపల్లి, జులై 07(మనం ప్రతినిధి): పెద్దపల్లి పట్టణంలోని గుండం కట్ట, సబ్ స్టేషన్ పరిధిలో గల విద్యుత్ మరమ్మత్తుల కారణంగా శనివారం చందపల్లి, నిట్టూర్, నిమ్మనపల్లి, చింతలవాడ, తెనుగువాడ, మజీద్ ఏరియా, అమర్‌నగర్, మిషన్ కాంపౌండ్ ఏరియా, టీచర్స్ కాలనీ, శాంతినగర్, హనుమాన్‌నగర్, బస్‌స్టాండ్ ఏరియా, తిలక్‌నగర్, సాగర్‌రోడ్డు, జెండా కూడలిలో ఉదయం 9.00గంటల నుండి మధ్యాహ్నం 1.00గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడునని పెద్దపల్లి సహాయక డివిజనల్ ఇంజనీర్ ఎం.సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఎం.సత్యనారాయణ ఆప్రకటనలో పేర్కొన్నారు.

## నియోజకవర్గ టిడిపి కో-ఆర్డినేటర్‌గా హరీష్



హుజురాబాద్ రూరల్, జులై 7 (మనం న్యూస్): హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కో-ఆర్డినేటర్ గా హుజురాబాద్ పట్టణానికి చెందిన అయిత హరీష్ ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ప్రకటించారు ఈ మేరకు హైదరాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో హరీష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేసే దిశంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

భూ క్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికి అలసత్వం వహించడం సరికాదని, లబ్దిదారులు ముందుకు వచ్చి చెల్లింపులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. జీఒ 58క్రింద గతంలో 20వేల 668మంది లబ్దిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని, వాటిలో 561పట్టాల పంపిణీ ఇంకా పెండింగ్‌లో ఉందని దీనిని రెండు రోజులలో పూర్తి చేయాలని సంబంధిత కలెక్టర్‌లకు సూచించారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫ్ తేదిని 2జూన్ 2020కు పొడిగిస్తూ జీఓ 58,59,76కింద ప్రభుత్వం మరోమారు దరఖాస్తులను స్వీకరించిందని, జీఓ 58కింద 1,20,357 జీఓ 59క్రింద 57,661, జీఓ 76కింద 11,810 దరఖాస్తులు వచ్చాయని, వీటిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెలరోజుల వ్యవధిలో క్షేత్రస్థాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. జీఓ 118క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు 15రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ధరణి క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్‌లకు ఆయన సూచించారు. భూసమస్యల పరిష్కారం కోసం ధరణిలో నూతనంగా ఐదు మాడ్యూల్స్ అందుబాటులోకి తెచ్చామని, ధరణి సేవలను విస్తృతం చేయడంతో పాటు చిన్న, చిన్న లోపాలను సవరించడం జరుగుతుందని తెలిపారు. ఆర్ఎస్ ఆర్ ప్యూరిఫికేషన్ కోసం ముందస్తుగా 5ఎకరాలపై ఉన్న 12,546కేసులను మండలాల వారిగా గుర్తించి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిస్సింగ్ సర్వే నెంబర్లు, విస్తీర్ణ సవరణ, ఆర్ఎస్ఆర్ విస్తీర్ణం, ప్రస్తుతం ఉన్న సర్వే నంబర్‌లు పరిశీలించి పరిష్కరించాలని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ భూ సంబంధిత అంశాలపై తహాశీల్దార్లతో చర్చించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని, పెండింగ్ మ్యూటేషన్స్, నాల కేసులు పూర్తి చేయాలని కలెక్టర్ తహాశీల్దార్లకు తెలిపారు. జిల్లాలో జీఓ 59కింద చెల్లింపులు ప్రారంభించని దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని, 3రోజులలో చెల్లింపులు ప్రారంభించని పక్షంలో ప్రభుత్వం తన భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటుందని ఆనోటీసులలో తెలుపాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లాలో జీవో 58కింద1414 దరఖాస్తులు, జీఓ 76కింద 1893దరఖాస్తులు, జీఓ 59ద్వారా వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ బృందాలు ప్రజలకు ముందస్తుగా సమాచారం అందించి టాంటాం చేసి గ్రామాల వారిగా మున్సిపాలిటీలలో వార్డుల వారీగా క్షేత్రస్థాయి విచారణ జరిపించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోపు నిబంధనల ప్రకారం వచ్చిన దరఖాస్తులలో అర్హులను ఎంపిక చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈవీడియోసమావేశంలో ఆర్డీవో కె.వీరబ్రహ్మాచారి, తహాశీల్దార్లు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య



వెల్గటూర్, జులై 7 (మనం న్యూస్): ఆర్థిక కారణాలతో జీవితం పై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పైడిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన గంగాధరి మల్లేశం (24) యువకుడు ఆర్థిక పరమైన కారణాలలో జీవితం పై విరక్తి చెంది శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్వేత తెలిపారు.

## సింగరేణి మెడికల్ కాలేజీలో కార్మికుల పిల్లలకు 50 శాతం సీట్లు కల్పించాలి

**-పిసిసి డాక్టర్ సెల్ వైస్ ప్రెసిడెంట్ దాసరపు శ్రీనివాస్**



రామకృష్ణాపూర్,జూలై 07 (మనం న్యూస్): . సింగరేణి మెడికల్ కాలేజీలో కార్మికుల పిల్లలకు 50 శాతం సీట్లు కల్పించాలనిపిసిసి డాక్టర్ సెల్ వైస్ ప్రెసిడెంట్ దాసరపు శ్రీనివాస్ అన్నారు. రామకృష్ణాపూర్ పట్టణ పరిధి తిమ్మాపూర్ లోని కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం,దానికి సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ గా నామకరణం చేయడాన్ని స్వాగతిస్తున్నామని, సింగరేణి సంస్థ సహాయంతో ఏర్పాటు చేసిన కాలేజీలో సింగరేణి కార్మికుల పిల్లలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడం సరి కాదన్నారు. సింగరేణి కార్మికులు,కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో పోరాటాలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.గోదావరిఖని, రామకృష్ణాపూర్,బెల్లంపల్లి ఏరియాలోని సింగరేణి ఏరియా ఆస్పత్రులను అన్నిటిని అనుసంధానం చేసి మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలని అన్నారు.సింగరేణి ఆసుపత్రులలో డాక్టర్ల కొరత లేకుండా డాక్టర్లను నియమించి కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నరు.

# ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ము కాస్తున్న విద్యాశాఖ అధికారులు

**టీ.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్**



కరీంనగర్,జులై07 (మనం న్యూస్): జిల్లాలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నా డీఈవో అధికారులు చర్యలు తీసుకోవడం లేదని టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ ఆరోపించారు.శుక్రవారం టీడీపీ కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన టీ ఎన్ ఎస్ ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో కాకుండా జిల్లాలోని అనేక పాఠశాలలు పదవ తరగతి విద్యార్థులకు లక్ష నుండి లక్షా యాభై వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నాయని, సదరు పాఠశాలలపై విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విచారణ చేపట్టాలని రవీందర్ డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం పాఠశాలల నిర్వహణ, ఆదాయ, వ్యయాలు విద్యాశాఖ కు సక్రమంగా అందించడం లేదని, ఈ వ్యవహారం పై విద్యాశాఖ అధికారులు చర్యలకు ఉపక్రమించడం లేదన్నారు. విద్యాహక్కు చట్టం, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిరుపేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు కేటాయించడం లేదని అన్నారు.అదేవిధంగా ఐఐటి అకాడమీలు, ఇంటర్నేషనల్, ఈ టెక్నో వంటి తోక పేర్లతో విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ అడ్మిషన్లు చేపడుతూ మోసం చేస్తున్నటువంటి పాఠశాలలపై డీఈవో దృష్టికి వచ్చినా చర్యలు తీసుకోకుండా చూసీ చూడనట్టు వివరిస్తున్నారని మండిపడ్డారు.కరీంనగర్ డీఈఓ అసలు ఉన్నారా అనే సందేహం కలుగుతోందని, ఏ సమస్య తన దృష్టికి వచ్చినా పట్టించుకోరని ఆయన ఆరోపించారు.డీఈవో కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ప్రైవేట్ పాఠశాలలు ఐఐటి అకాడమీ పేరుతో నడుస్తున్నా చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు.ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల నుండి వసూలు చేసే ఫీజుల వివరాలు పాఠశాల ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రైవేట్ పాఠశాలలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న డీఈఓ అధికారులపై చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని రవీందర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ పటేల్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రాజు, శ్రీకాంత్, శివ ప్రసాద్, నజీర్, ప్రశాంత్, రాజ్ కుమార్, రాకేష్, వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న గురువందన కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి



పెద్దపల్లి, జులై 07(మనం ప్రతినిధి): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో నిర్వహించబోయే గురువందన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునిల్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో ఆహ్వాన పోస్టర్లను ఆయన విడుదల చేశారు.

### విద్యార్థులకు సరిపడా టీచర్లను నియమించాలి

### జిల్లా అధ్యక్షుడు సునీల్‌రెడ్డి

అనంతరం సునిల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను బట్టి టీచర్లను సర్దుబాటు చేయాలని అధికారులను కోరారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, సర్వీస్ పర్సన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఉపాధ్యాయులకు ప్రమోషన్, పీఆర్సీ కమిటీ వేసి ఐఆర్‌ను ప్రకటించాలని, సీపీఎస్ ఉద్యోగులకు సంబంధించిన డీఏ ఏరియర్స్ విడుతల వారిగా చెల్లించాలన్నారు. గురువందన కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి హాజరు అవుతారని, ఆయన చేతుల మీదుగా 75మంది ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాసరావు,గౌరవ అధ్యక్షులు పాకాల విజయేంధర్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు ఎలుగం కనుకయ్య, బెల్లంకొండ గిరిధర్‌రెడ్డి, జిల్లా బాధ్యులు కన్నోజు రామేశ్వర్, తూర్పాటి చంద్రశేఖర్,రవి, వివిధ మండలా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలసంకుల అనిల్ ప్రసాద్,బోజనపల్లి వెంకటేశ్వర్లు, చెట్ల గణేష్, రవిందర్, రావికంటి పవన్,ఎట్టెం వీరస్వామి, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేశ్, సురేందర్,మునికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం



సిరిసిల్ల టౌన్,జులై 07( మనంన్యూస్): కేంద్ర ప్రభుత్వ వ్యాఖరి ని నిరసిస్తూ రాజకీయ కక్ష సాధింపు ధోరణి ని నిరసిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్‌లో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ,ఆకునూరు బాలరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కామిని వనిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సూర్యదేవరాజు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చుక్క రాజశేఖర్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిందం శ్రీనివాస్, పట్టణ ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు నక్క నరసయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు అగిన సతీష్ రెడ్డి, మల్ల భాను ..వంగ మల్లేశం... తడక వెంకటేశం... కాంగ్రెస్ నాయకులు.. కాసర్ల రాజు.... రియాజుద్దీన్... ఫయాజుద్దీన్... పర్వేజ్ ,అన్నదాస్, భాను,వేణు, తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్‌పి ఆధ్వర్యంలో సత్సంగం



కరీంనగర్, జులై 7 (మనం న్యూస్)ః విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి, దుర్గావాహినిల ఆధ్వర్యంలో స్థానిక సాయినగర్‌లో శుక్రవారం ఘనంగా సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన గోరక్ష విభాగ్ ప్రముఖ్ ఊట్కూరి రాధా కృష్ణారెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో లవ్ జిహాద్ కేసులు ఎక్కవ అవుతున్నాయని, దుర్గావాహినిలు, మాతృమూర్తులు జాగ్రత్తగా ఉండాలని సూ చించారు. పిల్లలు చెడుదారులు పట్టకుండా ఎవరితో స్నేహం చేస్తున్నారో, సెల్ ఫోన్లు ఎక్కువగా ఎవరితో మాట్లాడుతున్నారో కనిపెట్టాలన్నారు. కరినగర్ లో కొంత మంది లవ్ జిహాద్ ఉత్సులో పడుతున్నారని, హిందూ యువతులు, వారి తల్లి దండ్రులు జాగ్రత్తగా ఉం డాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో మాతృ శక్తి జిల్లా సంయోజిక శ్రీరామోజు సంగీత, జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహకార్యదర్శి తోట రాజేందర్, నగర అధ్యక్షులు ఎనగుర్తి రమేష్, నగర సంయోజిక బేతి సుమలత, స్థానిక మహిళలు, యువతులు పాల్గొన్నారు.



### జర్నలిస్టుల పిల్లలకు వందశాతం ఫీజు రాయితీ కల్పించాలి

### టీడబ్లుజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

పెద్దపల్లి, జులై 07(మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో వందశాతం రాయితీ కల్పించాలని టడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోగుల విజయ్‌కుమార్, సుంక మహేష్‌లు కోరారు. స్కూల్ ఫీజులు రాయితీపై శుక్రవారం డీఈఓ కార్యాలయంలోని సూఫరింటెండెంట్‌లు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాటాడుతూ జర్నలిస్టుల వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారని, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటున్న జర్నలిస్టులు చాలీచాలనీ, వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, కావున ఫీజుల రాయితీలో వందశాతం కల్పించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో కల్పించాలని ఆవినతిలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టీడబ్ల్యుజేఎఫ్ జిల్లా సభ్యులు నూక రామదాసు, సుంక శ్రీధర్, పల్ల మహేష్, షాబీర్‌పాషా, గోపికృష్ణ, సుమన్, సబ్బు సతీష్, సంతోష్, సీనియర్ జర్నలిస్టు మధులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



పెద్దలింగాపూర్ ఆఖిపార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సంకటి కొంరయ్య అనారోగ్యంతో బాదపడుతుండుగ .సర్పంచ్ గొడి శెల జితెందర్ గౌడ్ ఈ రోజు నిమ్స్ హస్పిటల్ కి వెల్లి తక్షణ సహాయం క్రింద 5,000/-రూ అందజేసి. ఈవిషయం ఎంఎ ల్‌ఏ రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకుపోయి మీకు రెండు మూడు రోజులలో ఔజి అందజేస్తామని అన్నారు.

ఇల్లంతకుంట జూలై 7 (మనం న్యూస్)

### బోనమెత్తిన ఎమ్మెల్యేవిద్యాసాగర్ రావు దంపతులు



మెట్ పల్లి,జులై7( మనం న్యూస్): ఆషాడ మాసంలోగ్రామ దేవతలు అమ్మవార్లకు బోనాల సమర్పించి మొక్కలు తీర్చుకోవడం ఆనవాయి తీగా వస్తున్న ఆచారంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ దంపతులు పట్టణంలో తమ ఇంటి నుండి అమ్మవారికి సమర్పించే బోనం ఎత్తుకొని పురవీధుల గుండా కాలి నడకతో ఊరి చివరలో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి గుడి వద్దకు వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత, పలువురు ఏఎంసి డైరెక్టర్లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు. జడ్పీ చైర్ పర్సన్ అమ్మవారికి చీర సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారికి బోనాలు సమర్పించడం తరతరాలుగా వస్తున్న ఆచారం అన్నారు. ఆషాడ మాసం ఈ బోనాల పండుగ పట్టణ ప్రజలు భారీ ఎత్తున జరుపుకుంటా రన్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే దంపతులు తెలిపారు.

### పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



మెట్ పల్లి,జులై7( మనం న్యూస్ ): పట్టణంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేస్తున్న పనులను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన ఆరవ వార్డులో పారిశుద్ధ పనులను పరిశీలించి వారికి తగు సూచనలు చేశారు. వర్షాలు పడుతున్నందున మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా గుంతలలో మురికి నీరు నిల్వ ఉన్నచో ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు.దోమలు వ్యాప్తి చెందకుండా పాగింగ్ చేయించాలని చెప్పారు. ఆయన వెంట ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్ లు ఉన్నారు.

## చింతలపల్లిలో వర్షానికి కూలిన ఇల్లు



శంకరపట్నం,జులై 07(మనం న్యూస్): శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి బొంతల రవి అనే వికలాంగుడి ఇల్లు కూలింది. అతను ప్రతిరోజు కూలి పని చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు.ఇతనికి భార్య ఇద్దరు ఆడ పిల్లలు ఒక మానసిక వికలాంగుడైన కుమారుడు ఉన్నారు. కడు పేదరికంలో ఉన్న రవి కూలి పనిచేసుకుంటూ రేకుల ఇల్లు నిర్మించుకున్నాడు. రాత్రి కురిసిన వర్షానికి ఇల్లు గోడలు కూలినాయి. ప్రభుత్వం రవి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఎస్సీ,ఎస్టీ కేసులను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలి



## ప్రతి నెల30వ తేదీన పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి, జులై 07(మనం ప్రతినిధి): ఎస్సీ, ఎస్టీ కేసులను ఎప్పటి కప్పుడు సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ సంబంధిత కమిటీ సభ్యులకు, పోలీస్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాధితులకు నష్టపరిహారం చెల్లింపులపై చర్చించారు. జిల్లాలో 97కేసులకు ప్రభుత్వం 70లక్షల 95వేల పరిహారం మంజూరు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 56మంది బాధితులకు 35లక్షల పరిహారం అందించామని, మిగిలిన 33లక్షల 95వేల పరిహారం పెండింగ్‌లో ఉందని అధికారులు తెలిపారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో నిబంధనల మేరకుపరిహారం సకాలంలో అందించాలని,కేసుల పురోగతి ప్రకారం పరిహారం అందించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పోలీస్‌వారి చార్జిషీట్ ప్రకారం పెండింగ్ లేకండా వెంట వెంటనే పరిశీలన చేసి క్లియర్ చేయాలని సూచించారు. 2022జనవరి 1వ తేది నాటికి కోర్టులో 157కేసులు పెండింగ్‌లో ఉండగా, 2023సంవత్సరంలో 20కేసులు నమోదు అయ్యాయని, మొత్తం 177కేసులకు గాను 12 పరిష్కారం కాగా, 165కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలపారు. పెద్దపల్లి జిల్లాలో ఏసిపీ వద్ద 14కేసులు పెండింగ్‌లో ఉండగా, గోదావరిఖని ఏసిపి వద్ద 16కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, కోర్టులో 165కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మొత్తం 195ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రతినెల 30వ తేదీన పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలని, ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను వివరించాలని, ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల వివక్ష పాటిస్తే చట్ట ప్రకారం తీసుకునే చర్యలు, ఎస్సీ,ఎస్టీ రాజ్యాంగం కల్పించిన హక్కులను వివరించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశం అనంతరం విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు పెద్దపల్లి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్ భద్రత పరికరాలు కల్పించి కార్మికులతో పనులు చేయించే విధంగా చూడాలని, రామగుండం సోషల్ వేల్ఫేర్ గురుకుల రెసిడెన్షియల్ కాలేజీ నుండి ఎస్టీ కాలనీ వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈసమావేశంలో ఆర్డీవో కె.వీరబ్రహ్మాచారి, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి నాగలేశ్వర్, పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్, సీఐ సతీష్, కరీంనగర్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పవన్‌కుమార్, జిల్లా షెడ్యూల్ తెగల అధికారి కార్యాలయ సభ్యులు దివాకర్‌రావు, కమిటి సభ్యులు సూర వెంకటేశం, మధునయ్య, రాజ్‌కుమార్, సాయిరాం నాయక్, ఎన్‌జిఓలు రాజయ్య,కె రాజగోపాల్, సెక్షన్ అధికారి డి.టి ప్రవీణ్, ఎస్‌డబ్ల్యుఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 8వ వార్డులో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమం



పెద్దపల్లి, జులై 07(మనం ప్రతినిధి): నిత్యం పరితపించే 8వ వార్డుకు కౌన్సిలర్ సేవారత్న బొంకూరి భాగ్యలక్ష్మీ స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని కొన సాగిస్తున్నారు. వార్డు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వార్డు పరిశు భ్రంగా ఉండాలని ప్రతి శుక్రవారం స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాలు యాధా విధిగా నిర్వహిస్తున్నారు. వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దోమలు ప్రభల కుండా బ్లీచింగ్ ఫౌడర్ చల్లి క్లోరినేషన్ పనులను నిర్వహించారు.

## సీసీరోడ్లు నిర్మాణ పనులకు రూ.3లక్షల నిధులు మంజూరు

## నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ చీఫ్‌విప్‌కు కృతజ్ఞతలు

### కౌన్సిలర్ సేవారత్న బొంకూరి భాగ్యలక్ష్మీ



**ప్రభుత్వ చీఫ్‌విఫ్ భానుప్రసాద్‌రావుకు కృతజ్ఞతలు**

**కౌన్సిలర్ సేవారత్న బొంకూరి భాగ్యలక్ష్మీ**

అడగ గానే సీసీ రోడ్డు పనుల కోసం 3లక్షల నిధులు కేటాయించిన శాసన మండలి ప్రభుత్వ చీఫ్‌విఫ్ భానుప్రసాద్‌రావుకు కౌన్సిలర్ సేవారత్న బొంకూరి బాగ్యలక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు. ఈపనులు తొందరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఆర్‌టీసీ రజాక్ ఇంటి నుండి శంకర్ నిలయం వరకు డ్రైనేజీ పనుల కొరకు రెండు నెలల క్రితం పురపాలక సంఘం సాధారణ సమావేశంలో తీర్మాణం జరిగిందని, డ్రైనేజీ పనులు కూడా ప్రారంభిస్తామని, విద్యానగర్‌లోని బొంకూరి డేవిడ్ ఇంటి నుండి మామిడిపెల్లి బాపయ్య ఇంటి వరకు, సయ్యద్ నబీ కాలనీలోని మహ్మద్ ఇమ్రాన్ ఇంటి నుండి జండా వరకు డ్రైనేజీ పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని తెలిపారు. కాలనీలో డ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్డు నిర్మానాలు త్వరితగతిన పూర్తి చేస్తామని, వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తొందరగా పనులను పూర్తి చేయాలని కమీషనర్ పలు మార్లు కోరడం జరిగిందని కౌన్సిలర్ భాగ్యలక్ష్మీ తెలిపారు. 8వ వార్డులో జరిగిన నాలుగు సీసీ రోడ్ల పనులకు సంబంధించిన శిలా ఫలకాలను మాత్రం ఇంకా ఆవిష్కరణకు నోచుకోలేదని, ఈపనుల విషయంలో నిబంధనలకు విరుద్దంగా సంబంధిత అధికారులు కాంట్రాక్టరుకు బిల్లులు చెల్లించారని, అన్యాక్రాంతమైన ప్రభుత్వ మరియు ప్రజాధనం దుర్వినియోగంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇంత వరకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని, లేని పక్షంలో ప్రజా క్షేత్రంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని కౌన్సిలర్‌సేవా రత్న బొంకూరి భాగ్యలక్ష్మీ తెలిపారు.

# దొంగతనాల నివారణకు పెట్రోలింగ్ ,నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి

### జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



జగిత్యాల ప్రతినిది జూలై 7(మనం న్యూస్): జిల్లాలో చోటుచేసుకుంటున్న దొంగతనాలపై పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి నిఘాను పటిష్టం చేయాలని జిల్లా ఎస్పి ఎగ్గడి భాస్కర్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి జిల్లాలో జరుగుతున్న దొంగతనాల నివారణ గురించి డీఎస్పీలు, సి.ఐలు, ఎస్.ఐలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలోని పౌరులందరికీ తమ యొక్క ఆస్తిపాస్తులు సురక్షితం అనే భరోసా కల్పిస్తూ అన్ని వనరులను సమర్థవంతంగా ఉపయోగిస్తూ ఎల్లవేళల నిఘా వ్యవస్థను పకడ్బందీగా అమలు పరుస్తూ విధులు పక్కగా నిర్వహించాలన్నారు. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసు ఛేదన గురించి అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు ఛేదించాలని సూచించారు. గత పది సంవత్సరాల నుండి దొంగతనాలు చేసిన నేరస్తుల యొక్క బయోడేటా తయారుచేసి వారి యొక్క కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకుని ఇన్ఫర్మేషన్ వ్యవస్థను రూపొందించుకోవాలని సూచించారు.జిల్లాలో ఎక్కడ దొంగతనం జరిగినా నేర స్థలాన్ని సందర్శించాలని దానిద్వారా నేరం ఎలా చేశారు, ఎవరు చేశారని తెలుసుకోవచ్చుని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో, కాలనీలలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసు వారికి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. పోలీసు శాఖ వారు సూచించిన సూచనలను పాటించి దొంగతనాల నివారణకు ప్రజలు సహకరించాలని ఎస్పీ గారు కోరారు.



## తహసిల్దార్ కార్యాలయానికి

# బెంచీల వితరణ

వెల్గటూర్,జూలై 07(మనం న్యూస్): ఎండ పల్లి నూతన తాహసిల్దార్ కార్యాలయానికి శుక్ర వారం కొత్తపేట గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరక్టర్ జీరెడ్డి మహేందర్ రెడ్డి తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం 20 వేల రూపాయల విలువైన బెంచీల ను ఎండ పల్లి తాహసిల్దార్ కార్యాలయం లో తాహసిల్దార్ ఎం.ఉదయ్ కుమార్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి,కంది లావణ్య విష్ణు, బిఆర్ఎస్ నాయకులు ఏలేటి కృష్ణారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొంగల చంద్రారెడ్డి, సత్యనారాయణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్యనియామకాల పత్రాల అందజేత



రామగిరి,జూలై 07 మనం న్యూస్ : రామగుండం-3 ఏరియాలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఆన్ ఫిట్ అయిన ఉద్యోగుల డిపెండెంట్ లకు 5 గురికి కారుణ్య నియమకాల పత్రాలను శుక్రవారము జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఆర్జీ-3 జిఎం ఎన్.సధాకర్‌రావు అందజేశారు. జిఎం మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని,చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని,అందరూ కూడా మంచిగా చదువుకున్న వారు ఉన్నారని మీకంటే సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో,పనినేర్చుకొని,కలిసి కట్టుగా పనిచేసి ముందు ముందు మంచి పదోన్నతలు సాధించి మీరు మీతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిబిజికె ఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య,అధికారుల సంఘం ప్రతినిధి టి.వెంకటేశ్వర్లు,సివిల్ డిజి ఎం పద్మ రాజు,డివైపిఎం లు ఎం.రవీం దర్‌రెడ్డి,కే.మారుతి,సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మీనారాయణ, సీనియర్ పి.వోపి రాజేశం,తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీ పై అవగాహన



రామకృష్ణాపూర్,జూలై 07 (మనం న్యూస్):రామకృష్ణాపూర్ లోని గ్రీన్ ఉడ్ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు,ఉమెన్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై రామకృష్ణాపూర్ ఎస్ ఐ అశోక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు,వేధింపులు,ఉమెన్ సేఫ్టీ,పోలీస్,షీ టీమ్స్ ప్రాముఖ్యత గురించి తెలిపారు.తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై భవిష్యత్తు జీవితం నాశనం చేసుకోవద్దని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి లక్షణాలు అలవర్చుకొని పట్టుదలతో చదివి ఉద్యోగాలు సంపాదించుకోవాలని చదువు వలనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని విద్యార్థులకు సూచించారు.ఆన్లైన్ మోసాలకు అడ్డుకట్ట వేయుట తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు,బంధువులకు,చుట్టూ ప్రక్కల వారికి,మీ గ్రామంలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ట్రాఫిక్ రూల్స్,రోడ్ సేఫ్టీ పై అవగాహనా ఉండాలని,మి తల్లితండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని,రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని,వాహనాలకు సంబంధిత పత్రాలన్నీ ఉంచుకోవాలని సూచించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బేగంపేటలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

- ఇద్దరు వ్యక్తులు నుండి 30 లీటర్ల గుడుంబా,ఒక మోటార్ సైకిల్ స్వాధీనం
- ప్రజల రక్షణ,భద్రత పోలీస్ బాధ్యత
- అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే సమాచారం అందించాలి
- మంథని సీఐ సతీష్

రామగిరి,జూలై 07 మనం న్యూస్ : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని బేగంపేట్ గ్రామంలో శుక్రవారం మంథని సీఐ సతీష్ ఆధ్వర్యంలో ఎస్ఐలు రవిప్రసాద్,మధుసుధన్‌రావు,రాణి,దివ్వ,20 మంది పోలీసులు,ఎక్సైజ్ అధికారులతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజలతో మాట్లాడడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలం అంజి,పాముల భాస్కర్ దగ్గర 30 లీటర్ల గుడుంబా,క షైన్ బండిను పట్టుకోవడం,సరైన ధ్రువపత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలను స్వాదీన పరుచుకోనైనది తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ,భద్రత పోలీస్ బాధ్యత అని,గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్థులు,షెల్టర్ తీసుకొని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని,యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.



గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు,మోసగాళ్ల ఫోన్ కాల్స్,మేసెజ్‌లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ,కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల ఉంటుందని,భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ సతీష్,రామగిరి ఎస్ఐ రవిప్రసాద్,దివ్య,మంథని ఎస్ఐ మధుసూధన్‌రావు,రాణి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంబ్రిడ్జి విద్యా విజ్ఞానయాత్రలో పాల్గొన్న పారమిత ప్రతినిధులు



కరీంనగర్, జులై 7 (మనం న్యూస్): పారమిత విద్యాసంస్థలు, ఎక్స్ ప్లోరిక పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్ రశ్మిత ప్రసాద్‌లు లండన్ నగరంలోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తోన్న విద్యా విజ్ఞాన యాత్రలో పాల్గొంటున్నారు. ఈ నెల 3 వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరుగుతోన్న వివిధ వర్క్ షాపులు, కాన్ఫరెన్స్‌ల్లో పాలు పంచుకుంటున్నారు. ఇందులో భాగంగా భారత దేశం నుండి వెళ్ళిన ప్రతినిధి బృందంలో పాఠశాలల ప్రమోటర్లు, ప్రఖ్యాత విద్యావేత్తలు, విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న పరిశోధకులు, హార్వర్డ్ , కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు ఈ విద్యా సంబంధిత వర్క్ షాప్‌లో పాల్గొంటున్నారు. ఈ సమావేశాల్లో విద్యారంగంలో కావలసిన నిరాటంక పరిశోధనల ఆవశ్యకత, విద్యారంగంలో ఉన్న సమస్యలు, పాఠ్య ప్రణాళికలు, బోధన అభ్యసన ప్రక్రియలు, అభ్యసనంలో ప్లేవే మెథడ్ యొక్క పాత్ర, పటిష్ఠమైన వ్యవస్థను నడిపే విధానాలు, జన సమూహంలో ప్రసంగించే నేర్పు, అభ్యసనంలో సామాజిక , భావోద్వేగాల పాత్ర పై విభాగాల్లో భారత దేశ విద్యాసంస్థలలో తీసుకు రావల్సిన మార్పులపై అంశాలను విద్యాసంస్థలలో జోడించే విధానంపై చర్చించారు. విద్యా విహారయాత్రలో భాగంగా ప్రతినిధి బృందం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయాన్ని, ట్రంపింగ్టన్ పాఠశాలలను, విద్యావనరులను సందర్శించారు.

# సింగరేణిలో అద్దె ప్రతిపాదకన నడిచే వాహన యజమానులు

## డ్రైవర్లు చేస్తున్న సమ్మెను విజయవంతం చేయండి



రామగిరి,జూలై 07 మనం న్యూస్ : సింగరేణిలో గత రెండు రోజుల నుంచి అద్దె ప్రతిపాదికన నడిచే వాహన యజమానులు డ్రైవర్లు చేస్తున్న సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. అద్దె వాహనాల యజమానులు డ్రైవర్ల న్యాయమైన డిమాండ్‌లు సీఎం పిఎఫ్ రద్దు చేయాలని,పెరిగిన డీజిల్ రేట్లకు అనుగుణంగా స్లాబ్ రేట్ పెంచడం 2017 నుండి ఒకే విధంగా స్లాబ్ రేట్లు ఇవ్వడం నష్టం జరుగుతుందని,పెరిగిన రేట్ల అనుగుణంగా స్లాబ్ రేట్లు పెంచడం మూడు సంవత్సరాలు పత్రదిపాదికన ఉన్న ఆర్డర్‌ను ఆరు సంవత్సరాలకు పెంచడం,ఎక్స్ట్రా కిలోమీటర్ ఐదు నుంచి ఆరు రూపాయలు కాకుండా 20 రూపాయలు ఇవ్వాలని,ఇవే కాకుండా న్యాయమైన 12 డిమాండ్లను నెరవేర్చాలని,రెండు రోజుల నుండి సింగరేణిలో వాహన యజమానులు డ్రైవర్లు చేస్తున్న సమ్మె సింగరేణి యాజమాన్యం పట్టించుకోకపోవడం న్యాయం కాదని,అద్దె వాహన యజమానుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తాము సింగరేణి కోసం భూములను ఇండ్లను సర్వం కోల్పోయి ఉపాధి కోసం సింగరేణిలో అద్దె ప్రతిపాదికన వెహికల్ పెట్టుకుంటే సింగరేణి యజమాన్యం సీఎం పిఎఫ్ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తోంది అన్నారు. సింగరేణిలో నడిచే అద్దె వాహన యజమానుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే సింగరేణి వ్యాప్తంగా అన్ని జిఎమ్ ఆఫీసులను ప్రభావిత గ్రామాల సింగరేణి అద్దె ప్రతిపాదికన నడుస్తున్న వాహన యజమానులు డ్రైవర్లు ముట్టడిస్తామని పేర్కొన్నారు. వెంటనే న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభావిత గ్రామాల అద్దె వాహన యజమానులు డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పత్తి సాగుపై రైతులకు అవగాహన సదస్సు

ఇల్లందకుంట, జులై 7 (మనం న్యూస్): మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామంలో డబ్ల్యుడబ్ల్యుఎఫ్ – బిసిఐ వారి కేశవాపూర్ ఎఫ్‌పిసిఎల్ ఆధ్వర్యంలో భారత సుస్థిర పత్తి యాజమాన్య పథకం ద్వారా రైతులకు పత్తి పంట సాగుపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పత్తి పంటలో అంతర పంటలు వేసుకోవాలని, పత్తి చేనులో చుట్టూ బిటి పత్తి గింజలు విత్తు కోవాలని సూచించారు. పత్తి విత్తనాలు కొనుగోలు చేయనప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని తెలిపారు. పత్తి పంటలో 45 రోజుల వరకు ఎలాంటి పురుగు మందులు కొట్టరాదని, కాండానికి బొట్టు పద్ధతి ద్వారా పత్తిలో వచ్చే రసం పీల్చే పురుగులు నివారించవచ్చని తెలిపారు. వర్మి కంపోస్ట్ సేంద్రియ ఎరువులు, చెరువు మట్టి, వేసుకోవాలని తెలిపారు. రైతులు రెండు లేక మూడు పురుగు మందులను కలిపి పిచికారి చేయరాదని. ఎరుపు రంగు గుర్తులు ఉన్న మందులు పిచికారి చేయరాదని తెలిపారు. పత్తిలో మిత్ర పురుగులు పెరగడానికి పురుగు మందులు కొట్టకుండా వేప నూనె, పసుపు రంగు స్టిక్కర్లు, లింగాకర్షక బుట్టలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసిఐ ఫీల్డ్ ఆఫీసర్ రావుల రాకేష్, గ్రామ



సర్పంచ్ సరోజన నాగన్న, ఉప సర్పంచ్ చుక్క రవి, రైతులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



కరీంనగర్, జులై 7 (మనం న్యూస్): రాహుల్ గాంధీ అనర్హత పై స్టే కోసం వేసిన పిటిషన్‌ను గుజరాత్ హై కోర్టు తిరస్కరించిన నేపథ్యంలో అధికారాన్ని ఉపయోగించుకొని బిజెపి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను స్థానిక ఇందిరా చౌక్ వద్ద శుక్రవారం దగ్దం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు మోడీ ప్రభుత్వం లక్షల కోట్లు లాభం చేస్తున్నదాన్ని పార్లమెంటులో రాహుల్ గాంధీ నిలదీస్తే సమాధానం చెప్పకుండా అధికారాన్ని అడ్డుపెట్టుకొని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. రాహుల్ గాంధీకి ప్రజల నుండి దేశ వ్యాప్తంగా వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక మోడీ ప్రభుత్వం కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతుందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాబోయేది కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ నాయక్, ఎండి. తాజ్, సమద్ నవాబ్, శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, బత్తిని చంద్రయ్య గౌడ్, గడ్డం విలాస్ రెడ్డి, దన్న సింగ్, ఎండి.చాంద్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, ముక్క భాస్కర్, పోరండ్ల రమేష్, దండి రవీందర్, షేక్ శేహెన్షా, నెహాల్ అహ్మద్, సలిమొద్దిన్, సిరాజొద్దీన్, రాజ్ కుమార్, తమ్మడి ఎజ్రా, ముల్కల యొన, బషీర్, కమల్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో కాకతీయ కాలేజి విద్యార్థినుల ప్రతిభ



హుజురాబాద్ రూరల్, జులై 7 (మనం న్యూస్): ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని కాకతీయ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపిసి ప్రథమ సంవత్సరంలో 470 మార్కుల గాను 466 మార్కులతో సిహెచ్. సునిష్మా, 465 మార్కులతో శివాని డివిజన్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. బైపీసీ విభాగంలో 430 మార్కులతో సోఫియా, 424 మార్కులతో ప్రతాపగిరి పద్మప్రియ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. సి ఈ సి విభాగంలో484 మార్కులతో సభియ ఫరూక్, 481 మార్కులతో డి .కావ్య శ్రీ, జక్కుల రాధిక డివిజన్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మారబోయిన వేణుమాధవ్, డైరెక్టర్లు సిహెచ్.రాజేశ్వర్ రెడ్డి, కవ్వ ప్రవీణ్ రెడ్డి, జె.ప్రకాష్‌రెడ్డి, కె.తిరుపతిరెడ్డి, రామకృష్ణ, మండల సత్యనారాయణ, కాసర్ల అనిల్, అధ్యాపక బృందం అభినందించారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షులుగా సమ్మయ్య



శంకరపట్నం, జులై 7 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల జాతీయ మానవ హక్కుల కమిటీ అధ్యక్షులుగా దండు సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా మోతే సదయ్యలను నియమిస్తున్నట్లు కమిటీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల రమేష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆకుల సంజీవరావులు ప్రకటించారు. ఈ మేరకు



వారికి శుక్రవారం నియామక పత్రాలను అందించారు. ఈ సం దర్భంగా సమ్మయ్య, సదయ్యలు మాట్లాడు తూ తమపై నమ్మకంతో నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీరాముల రమేష్, జిల్లా అధ్యక్షులు ఆకుల సంజీవరావుతో పాటు నాయకులు, సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



రామగిరి, జులై 7 (మనం న్యూస్): ఇసుక లారీ ఢీకొన్న ప్రమాదంలో మరణించిన రామగిరి మండలం లొంక కేసారం గ్రామానికి చెందిన కారుపాకల సతీష్, కారుపాకల సిద్ధార్థ్‌ల కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ప్రమాద ఘటనలో సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా, గత నాలుగు రోజులుగా హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన కుమారుడు సిద్ధార్థ్ గురువారం మరణించాడు. ఈ నేపథ్యంలో మృతుని స్వగ్రామం లొంక కేసారంలో నిర్వహించిన అంత్యక్రియల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొని నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు తోట చంద్రయ్య, మంథని నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, కల్వచర్ల ఎంపిటిసి సభ్యులు కొట్టే సందీప్, కాళేశ్వరం దేవస్థానం మాజీ డైరెక్టర్ ముత్యాల శ్రీనివాస్, లొంక కేసరం గ్రామ శాఖ అధ్యక్షులు వీరవేన శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఓదెలు, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి శ్రీధర్, వీణ తదితరులు పాల్గొన్నారు.



## అశ్రునయనాల మధ్య మహేందర్‌రెడ్డి అంత్యక్రియలు

హుజురాబాద్ రూరల్, జులై 7 (మనం న్యూస్): గుండెపోటుతో మృతి చెందిన బిఆర్ఎస్ నాయకులు నందగిరి మహేందర్ రెడ్డి అంత్యక్రియలు హుజురాబాద్ పట్టణంలోని హిందూ స్మశాన వాటికలో శుక్రవారం కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తల అశ్రునయనాల మధ్య జరిగాయి. ఎబివిపి, బిజెపి, బిజెవైఎం నాయకుడిగా, బిఆర్ఎస్ నాయకుడిగా పని చేసిన మహేందర్ రెడ్డి అంత్యక్రియలకు ఆయా పార్టీలకు చెందిన నాయకులు హాజరై సంతాపం ప్రకటించారు. అంత్యక్రియల సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డిలు పాడె మోశారు. కాగా స్మశాన వాటిక వద్ద కరీంనగర్ ఎంపి, బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్, హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌లు నివాళులర్పించారు.



# మోడీ ఎన్నికల శంఖారావ సభను విజయవంతం చేయాలి

### ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా తరలి రావాలి

### బిజెపి నగర మాజీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి



కరీంనగర్ కలెక్టరేట్, జులై 7 (మనం న్యూస్): ఈ నెల 8వ తేదీన వరంగల్‌లో జరుగనున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి నగర మాజీ అధ్యక్షులు బేతి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి కలను సాకారం చేసే విధంగా ఉండబోతోందన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 చివరలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఈ సభ ఎన్నికల శంఖరావం పూరించే విధంగా ఉండబోతోందన్నారు. ప్రతి బూత్ స్థాయి కార్యకర్త మొదలు పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు, జాతీయవాదులందరు సభకు స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ లకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు తాడూరి బ్రహ్మం, గుడిపాటి జితేందర్ రెడ్డి, వడ్డేపల్లి సుమన్, బలుసుల అనిల్, కందుకూరి వెంకటేష్, కంకటి సాగర్, రవీందర్, అవినాష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్

మంచిర్యాల, జులై 7 (మనం న్యూస్): రాష్ట్రంలో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నట్లు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రెవెన్యూ ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ జి.ఓ.నం. 58, 59, 76, 118 అమలు, ధరణి పోర్టల్ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో నివాసం ఏర్పాటు చేసుకొని ఏండ్లుగా జీవిస్తున్న వారికి అట్టి భూమిపై హక్కు కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జి.ఓ. సం. 58, 59 ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జి.ఓ. నం.59 క్రింద వచ్చిన దరఖాస్తులలో 10 లక్షల రూపాయలకు పైన చెల్లించాల్సిన 1 వేయి 458 దరఖాస్తుదారులు వెంటనే చెల్లింపులు జరిపేలా వారికి నోటీసులు జారీ చేయాలని, నిర్ణీత గడువులోగా చెల్లింపు చేయని పక్షంలో నిబంధనల మేరకు భవన నిర్మాణాల కూల్చివేయాలని తెలిపారు. 1 లక్ష రూపాయల లోపు చెల్లించాల్సిన 3 వేల 689 దరఖాస్తులకు నోటీసులు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని, నామమాత్రపు ధరలో భూ క్రమబద్ధీకరణకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా లబ్దిదారులకు వివరించాలని తెలిపారు. జి.ఓ. నం. 58 క్రింద గతంలో 20 వేల 668 మంది లబ్దిదారులకు ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫ్ తేదీని 2 జూన్ 2020కు పొడిగిస్తూ జి.ఓ. నం. 58, 59, 76 క్రింద ప్రభుత్వం మరో మారు దరఖాస్తులను స్వీకరించిందని, జి.ఓ. సం. 58 క్రింద 1 లక్షా 20 వేల 357 దరఖాస్తులు, జి.ఓ.నం. 59 క్రింద 57 వేల 661 దరఖాస్తులు, జి.ఓ. నం. 76 క్రింద 11 వేల 810 దరఖాస్తులు వచ్చాయని, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెలరోజుల వ్యవధిలో క్షేత్రస్థాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని తెలిపారు. జి.ఓ. నం. 118 క్రింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను 15 రోజులలోగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ధరణి క్రింద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. నూతనంగా ధరణి పోర్టల్లో 5 మాడ్యూల్స్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ క్రమంలో ధరణి సేవలను విస్తృతం చేయడంలో తలెత్తిన లోపాలను సవరించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ధరణిలో చేరిన నకిలీ సర్వే నెంబర్లు, డబుల్ సర్వే నెంబర్లు పరిష్కరించేందుకు మాడ్యూల్ తహశిల్దార్ లాగిన్ జత చేశామని, వివిధ సంస్థలకు మంజూరు చేసిన పట్టాదారు పాసుపుస్తకాలలో తప్పులు ఉ న్నట్లయితే సవరించే అధికారాన్ని కలెక్టర్ లాగిన్ కల్పించామని, ఆధార్ సీడింగ్ సమయంలో పొరపాటు వల్ల ఒకరి భూమి మరో వ్యక్తికి అనుసంధానమైందని, వీటి సవరణకు తహసిల్దార్ లాగిన్ అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. నాలా కన్వెన్షన్ భూములు, ప్రభుత్వ భూముల్లో, ఇంటి స్థలాలలో, మిస్సింగ్ సర్వే నెంబర్లకు సర్వే నెంబర్ల కేటాయింపుకు ఏర్పాటు చేశామని,



రైతు భూమిలో కొంత అమ్మినప్పుడు తన ఖాతాలో విస్తీర్ణం తొలగిపోలేదని, అలాంటి వాటిని సవరించేందుకు కలెక్టర్ లాగిన్ అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జి.ఓ. నం.59 క్రింద 2 వేల 819 దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తుల పరిశీలన కొరకు 7 బృందాలను నియమించడం జరిగిందని, 20 రోజులలోగా పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి నివేదిక అందిస్తామని తెలిపారు. జి.ఓ. నం. 76 క్రింద సింగరేణి స్థలాలలో నివాసం ఏర్పాటు చేసుకున్న వారి నుండి భూ క్రమబద్ధీకరణ కొరకు 674 దరఖాస్తులు వచ్చాయని, 370 మంది లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, 270 దరఖాస్తులు రిజిస్ట్రేషన్ కొరకు పెండింగ్లో ఉన్నాయని, త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలాదేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మనం కావలెను
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు
పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్
మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
రాజన్న సిరిసిల్ల : వేములవాడ (ఆర్.సి), వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, రుద్రంగి, చందుర్తి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట.
జగిత్యాల : జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల

- Friends Digitals, KNR - 7989030554

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076